# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 140 గుంటూరు, శుక్రవారం 30- 01 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349







## క్రైమ్ కౌంటర్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎంపీడీవో, ఎంఈఓ లు

క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : మంచి మంచి వార్తలతో తక్కువ సమయంలో తెలుగు రాష్ట్రాల ప్రజలకు దగ్గరైన తెలుగు దినపత్రిక క్రైమ్ కౌంటర్ నూతన క్యాలెండర్ ని గురువారం పెదకూరపాడు మండలం ఎంపీడీవో సాయి లీల మరియు మండల విద్యాశాఖ అధికారులు ఏకుల ప్రసాదరావు, తాడిశెట్టి సత్యనారాయణ ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులకు ప్రజలకు పత్రికలు వారధిగా పనిచేయాలని సూచించారు . సమాజంలోని అవినీతిని బయటకు తీసే విధంగా పత్రికా విలేకరులు పనిచేయాలని పేర్కొన్నారు . జర్నలిజం గౌరవ ప్రధానమైన వృత్తి అని తెలియజేశారు . సంవత్సరం అంతా కాల గమనాలు క్యాలెండర్లు తెలుపుతాయని నెలలలో వచ్చు ప్రముఖ దినాలు క్యాలెండర్ ద్వారా తెలుసుకోవచ్చు అన్నారు . ఈ కార్యక్రమాలలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది సూపరెంట్ సోమయాజులు, ఏపీఓ కోటమ్మ, జెఇ. రవికుమార్ ఇతరత్రా సిబ్బంది పాల్గొన్నారు





## క్రైమ్ కౌంటర్ కేలండర్ ను ఆవిష్కరించిన ఏఈ రామకృష్ణ, రిజిస్టర్ హుస్సేన్

క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : సమాజంలో ప్రజా సమస్యలను వెలికితీయటంలో విలేకరుల కృషి అమోఘమైనదేమి పెదకూరపాడు మండల సబ్ రిజిస్ట్రర్ హుస్సేన్ విద్యుత్ రామకృష్ణ గురువారం అన్నారు ఈ సందర్భంగా వారు క్రైమ్ కౌంటర్ తెలుగు దినపత్రిక నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు మంచి మంచి వార్తలు అందిస్తూ ప్రతి కాలంలో ప్రజలకు చేరువవుతున్న పత్రిక మరింతగా అభివృద్ధి చెందాలని కోరుకున్నారు





## క్రైమ్ కౌంటర్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన బ్రహ్మయ్య ముంతాజ్

క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : అనతి కాలంలోనే ప్రజలలో మంచి పేరు తెచ్చుకున్న క్రైమ్ కౌంటర్ తెలుగు దినపత్రికను పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు ఏటుకూరి బ్రహ్మయ్య, పల్నాడు జిల్లా తెదేపా ఉప అధ్యక్షురాలు షేక్ ముంతాజ్ గురువారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య పత్రికలు వారధిగా నిలవాలని సమాజంలో జరుగుతున్న చెడు మంచి పబ్లిక్ ముందుకు తీసుకురావాలని అన్నారు భవిష్యత్తులో పత్రిక మరింత అభివృద్ధి కావాలని వారు కోరుకున్నారు

# క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక ఆవిష్కరించిన వైజాగ్, డిసిపి మణికంఠ చందులో.!!



**పెద్దవడుగూరు, జనవరి 29 క్రైమ్ కౌంటర్ రాము రిపోర్టర్** ప్రజా సమస్యలపై నిక్కచ్చిగా వార్తలు రాస్తూ ప్రజల మందనలు పొందుతున క్రైమ్ కౌంటర్ దినపత్రిక వార్తా కథనాలు రాస్తుందని వైజాగ్ డీసీపీ మనికంట చందోలో పేర్కొన్నారు. నిజాలను నిర్భయంగా రాస్తూ వాస్తవాలను వెలుగులోకి తెస్తోందన్నారు. సామాన్యులను ఆలోచింప చేసి ప్రజలను చైతన్య పరుస్తుందని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ ప్రజల సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తున్న క్రైమ్ కౌంటర్ దిన పత్రిక పాత్ర ప్రశంసనీయమని సమాజ హితాన్ని దృష్టిలో వైజాగ్, డీసీపీ, మణికంఠ చందోలు మాట్లాడుతూ తెలుగువారి సాంప్రదాయాలను పండుగలను తిథివారాలను ప్రతిబింధించే ఒక పవిత్రమైన కార్యక్రమం. కాలగమనంలో శుభ సమయాలు గుర్తు చేస్తూ మంచి ఆలోచనతో ఏడాదిని ప్రణాళిక బద్ధంగా మొదలుపెట్టేలా ప్రేరేపిస్తుంది అన్నారు. క్రైమ్ కౌంటర్ క్యాలెండర్ ప్రతి పేజీలో తెలుగువారి జీవనశైలి సంస్కృతి కనిపిస్తుంది. ప్రతిరోజు మార్గదర్శిగా విలుస్తుంది అని అన్నారు. కొత్త క్యాలెండర్ ఆవిష్కరణ అంటే మన జీవితంలో కొత్త సవాలను అవకాశాలను స్వీకరిస్తూ ముందుకు సాగే ఒక శుభ సంకల్పం అని తెలిపారు. ముఖ్యంగా తెలుగువారి సాక్షాత్కారం అంటే కేవలం తేదీలను చూడటం కాదు మన తెలుగు సాంప్రదాయాన్ని పండగలను ముఖ్యమైన స్థితిని గుర్తించుకునే జ్ఞాపకాల పుట్ల,గొప్ప ఆచారమే క్యాలెండర్ ఆవిష్కరణ అని చెప్పటం జరిగింది.

# పల్నాడు జిల్లా తెదేపా కమిటీ ప్రమాణ స్వీకారానికి హాజరైన గుంజా గంగారావు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు బెల్లంకొండ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలో గురువారం జరిగిన తెలుగుదేశం పార్టీ జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారానికి పెదకూరపాడు నియోజకవర్గ తెదేపా బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు హాజరయ్యారు . మండలంలోని చంద్రాజుపాలెం గ్రామం నుండి గంగారావు ఆధ్వర్యంలో భారీగా కార్యకర్తలు అభిమానులు నాయకులు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆదేశానుసారం భారీగా బయలుదేరి వెళ్లారు కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ముంతాజ్ ను సన్మానించిన ఆటో డ్రైవర్లు





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షురాలు గా ప్రమాణస్వీకారం చేయబోతున్న షేక్ ముంతాజ్ ను పెదకూరపాడు మండల ఆటో యూనియన్ ఘనంగా గురువారం పెదకూరపాడు గ్రామంలో బస్టాండ్ ఆవరణలో సన్మానించారు భవిష్యత్తులో ఇలాంటి పదవులు మరెన్నో ఆమె అలంకరించాలని వారు కోరుకున్నారు

# మండల విద్యాశాఖ కార్యాలయ పనులను పరిశీలించిన ఎంఈఓలు





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** చురుకుగా కొనసాగుతున్న పెదకూరపాడు మండల విద్యాశాఖ కార్యాలయ పనులు . పెదకూరపాడు గ్రామంలోని మండల విద్యా శాఖ కార్యాలయంలో నూతన భవన నిర్మాణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి . గురువారం మండల విద్యాశాఖ అధికారులు ఏ కుల ప్రసాదరావు, తాడిశెట్టి సత్యనారాయణ పనులను పరిశీలించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వర త్వరగా నిర్మాణం పూర్తి చేసుకొని అందుబాటులోకి రానున్నట్లు తెలియజేశారు . గత మండల శాఖ విద్య భవనం పూర్తిగా శిధిలావస్థకు చేరుకుంది దీని స్థానంలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నూతన భవనం నిర్మాణం జరుగుతుంది .

# ట్రాన్స్‌ఫార్మర్ల రాగి తీగ దొంగలు అరెస్ట్



**కనిగిరి: క్రైమ్ కౌంటర్ ప్రతినిధి** జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు కనిగిరి డీఎస్పీ శ్రీ పి. సాయి ఈశ్వర యశ్వంత్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందం దొంగలను అరెస్ట్ చేశారు. కనిగిరి సీఐ యు. శ్రీనివాసులు, హెచ్ఎం పాడు ఎస్సై కె. మాధవరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్పెషల్ టీం, కనిగిరి, హెచ్ఎం పాడు, సీఎస్పురం మండలాల్లో ట్రాన్స్‌ఫార్మర్లను పగులగొట్టి రాగి తీగ దొంగతనం చేస్తున్న నాగులూరి అంకబాబు, నాగులూరి దుర్గాప్రసాద్, నల్లగట్ల వెంకటనారాయణలను గురువారం కనిగిరి--పొదిలి రోడ్డులోని పొగాకు బోర్డు సమీపంలో అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుంచి 13 ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి దొంగిలించిన 155 కిలోల రాగి తీగ (విలువ రూ. 1,51,600) స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అనంతరం కనిగిరి కోర్టులో రిమాండ్‌కు హాజరుపరిచారు. కేసును ఛేదించి రికవరీ చేసిన హెచ్ఎం పాడు ఎస్సై మాధవరావు గారిని మరియు సిబ్బందిని కనిగిరి డీఎస్పీ అభినందించారు.


# శ్రీవారి లడ్డు నెయ్యి కల్తీ చేసి మహా పాపం చేశారు.

**పాలు లేకుండా నెయ్యి తయారుచేసిన వైసీపీ ఘనలు**
**తల్లి పాలు కూడా కల్తీ చేయగల దుర్మార్గులు.**
**కల్తీ గాళ్లు తప్పు తెలుసుకొని స్వామి వారిని క్షమాపణ అడగండి**
**ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు**



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి:** వైసిపి హయాంలో 2019–24 మధ్య తిరుమల తిరుపతి దేవస్థానానికి నెయ్యి కానీ దాన్ని నెయ్యి పేరిట సరఫరా చేసారని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సిట్ నిగ్గు తేల్చిందని, దీనికి నెయ్యి కల్తీ ముఠా ఏమి సమాధానం చెబుతుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు ప్రశ్నించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాలే లేకుండా పామాయిల్, పామ్ కర్నెల్ ఆయిల్ తో సిద్ధం చేసిన పదార్థాన్ని నెయ్యి ముసుగులో సరఫరా చేసి మహా పాపానికి ఒడికట్టారని అన్నారు. శ్రీవారి లడ్డూలో సువాసనలు వచ్చేందుకు బీటా కెరోటిన్ లాంటి రసాయనాలను కలిపినట్లు సిట్ నివేదికలో తెలిందన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో ఏకంగా 60 లక్షల కిలోల కల్తీ నెయ్యి సరఫరా జరిగినట్లు, దీనితో 20 కోట్ల కు పైగా లడ్డూలు, ఇతర ప్రసాదాలు తయారు చేశారని, ఈ కుంభకోణంలో 235 కోట్ల టీటీడీ నిధులు దుర్వినియోగానికి పాల్పడడమే కాకుండా, కోట్ల మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసినట్లు నివేదిక వివరించిందన్నారు. దేవదేవుడి ప్రసాదం విషయంలో జరిగిన మహా కల్తీ గుట్టు రట్టైందని, నాటి వైసిపి నేతలు తల్లి పాలు కూడా కల్తీ చేయగలిగే దుర్మార్గులని వ్యాఖ్యానించారు. ఐదేళ్ల వైసిపి పాలనలో టీటీడీ నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి కల్తీ కి రహదారి నిర్మించి తిరుమలను అక్రమాల పుట్టగా మార్చారన్నారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని స్వామివారికి సతీసమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించాల్సి ఉన్నా.. జగన్మోహన్ రెడ్డి మాత్రమే పట్టు వస్త్రాలు ఇచ్చి హిందూ సంప్రదాయాలను కాలరాచాడని ఆరోపించారు. వెంకటేశ్వర స్వామి మీద నమ్మకం లేని గ్యాంగును తెచ్చి అందలం ఎక్కించి తిరుమల పవిత్రత మంటగోలిపారని, తిరుమలను అక్రమార్చనకు ఆదాయ వనరుగా మార్చుకొని రాజకీయ దుర్బుద్ధితో మత విశ్వాసం రెచ్చగొట్టిన దుర్మార్గులని ఆవేదన చేశారు. ఇప్పటికైనా శ్రీవారి లడ్డు నెయ్యి కల్తీ గాళ్ళు తప్పు తెలుసుకొని స్వామివారిని క్షమాపణ అడిగితే బాగుంటుందని, లేకపోతే వాళ్ళ పాపానికి నిష్పత్తి లేదని అన్నారు.

# సూర్య దేవాన్ష్ పుట్టినరోజు అన్నదానం.



**బిక్కవోలు క్రైం కౌంటర్ జనవరి 29**తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామం లేట్ మండ చిన వీర రాఘవ రెడ్డి హిందీ మాస్టర్ కుమారుడు ప్రకాష్ రెడ్డి మనుమడు "సూర్య దేవాన్ష్ రెడ్డి "పుట్టినరోజు సందర్భంగా ఈ రోజు బలభద్రపురం "కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ "ఆధ్వర్యంలో నిరుపేదలకు మూడు పూటలా అన్నదానం చేసి వారి ఆకలి తీర్చారు. ఈ అన్నదానం లో పాల్గొని ఆకలి తీర్చుకొన్న వృద్ధులు "అన్నదాత సుఖీభవ "అని దేవాన్ష్ ను ఆశీర్వదించారు.అన్నదానం చెయ్యడం, పేదల ఆకలి తీర్చడం అంటే ఎంతో శ్రద్ధ భక్తితో సహాయం చెయ్యడం ప్రకాష్ రెడ్డి నైజం. బలభద్రపురం లో కె అర్ కె ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగే అన్నదానం కార్యక్రమంకు ముందు నుండి తన వంతు సాయం అందిస్తున్న ప్రకాష్ రెడ్డి కి ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతూ దేవాన్ష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు ఆశీస్సులు తెలిపారు.ఆకలితో ఉన్న వారి ఆకలి తీర్చడం అంటే ఆ పరమేశ్వరుడికి నైవేద్యం పెట్టినట్లే. అన్నదానం చేసిన వారికి ఆ పరమాత్మ ఆశీస్సులు ఉంటాయి.

## కనిగిరి పార్టీ కార్యాలయం నందు వైసిపి శ్రేణులు సంబరాలు



**కనిగిరి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి** ఒంగోలు పార్లమెంట్ వైయస్ఆర్‌సీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు కావడంతో కనిగిరిలో వైయస్ఆర్‌సీపీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ రాజకీయ కక్షతో అక్రమ కేసులు బనాయించడం సరికాదని విమర్శించారు. ఇటువంటి చర్యలతో ప్రజా మద్దతు మరింత పెరుగుతుందే తప్ప తగ్గదని పేర్కొన్నారు. అక్రమ కేసులకు వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు భయపడరని, మరింత పట్టుదలతో పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వస్థ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి మంత్రికి ఆహ్వానం




**ఒంగోలు, అద్దంకి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సాయి తేజ తన సహచర డాక్టర్ ప్రదీప్ తో కలిసి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఫిబ్రవరి 4వ తేదీన గుంటూరు సిటీ నందు అమరావతి రోడ్డులో స్వస్థ హాస్పటల్ ను నూతనంగా ప్రారంభిస్తున్నట్లు ఆ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలని వారు మంత్రిని కోరారు. ఈ సందర్భంగా హాస్పటల్ నందు ప్రజలకు అందించే వైద్య సేవలు, అధునాతన మెడికల్ పరికరాలు తదితర అంశాలను గురించి డాక్టర్ సాయి తేజ మంత్రి రవికుమార్ కు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ తప్పకుండా ప్రారంభోత్సవానికి వస్తానని చెప్పారు. పేద ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించేందుకు హాస్పటల్ ను ఏర్పాటు చేసిన సాయి తేజ, ప్రదీప్ మరియు వారి డాక్టర్, సిబ్బంది బృందాన్ని మంత్రి రవికుమార్ అభినందించారు. తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని మంత్రి వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయి తేజ మాట్లాడుతూ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రి రవికుమార్ రావడం సంతోషంగా ఉందని అన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు స్వస్థ హాస్పటల్ ను ఏర్పాటు చేసినట్లు డాక్టర్ సాయి తేజ వెల్లడించారు.

## వైభవంగా ఆదిత్యుని కల్యాణం



**క్రైమ్ కౌంటర్ న్యూస్):**అరసవల్లి, జనవరి 29: అరసవల్లి సూర్యనారాయణ స్వామివారికి మాఘశుద్ధ ఏకాదశి సందర్భంగా గురువారం వైభవంగా కల్యాణం నిర్వహించారు. ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో ఆదిత్యుని ఆలయ అనివెట్టి మండ పంలో అర్చకులు, వేదపండితులు మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఉషా, ఛాయా, పద్మినీ సమేతంగా స్వామివారి కల్యాణం అత్యంత వైభవంగా జరి పంచారు. కార్యక్రమంలో ఇప్పిలి సాందీపశర్మ, దర్భముళ్ల శ్రీనివాసశర్మ, ఇప్పిలి షణ్ముఖశర్మ, వికాస్‌శర్మ, పార్థసారథిశర్మ, ఆలయ జూనియర్‌అసిస్టెంట్ బీఎస్ చక్ర వర్తి పాల్గొన్నారు. కాగా సూర్యనారాయణ స్వామివారిని దేవదాయ శాఖ విశ్రాంత కార్యదర్శి గిరిజా శంకర్ గురువారం దర్శించుకున్నారు.

ధర్మవరంలో అఖండ హరినామ సంకీర్తన ఎచ్చెర్ల, జనవరి 29: మండలంలోని ధర్మవరంలో గల రామమంది రంలో భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని 72 గంటలపాటు అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

## జానీ, ముంతాజ్ ప్రమాణ స్వీకారానికి భారీ ఎత్తున తెలుగు తమ్ముళ్లు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** గురువారం పల్నాడు జిల్లా అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేయుచున్న జాన్ సైదా , మరియు ఉపాధ్యక్షురాలుగా షేక్ ముంతాజ్ . పెదకూరపాడు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆధ్వర్యంలో భారీగా బయలుదేరి వెళ్లిన తెలుగు తమ్ముళ్ల నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు . పెదకూరపాడు మండలం నుండి ముంతాజ్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు . పెదకూరపాడు గ్రామ బస్టాండ్ ఆవరణ నుండి భారీగా వాహనాలు ఏర్పాటు చేసి స్లొగన్స్ చేసుకుంటూ ప్రమాణ స్వీకారానికి తరలి వెళ్లారు .

## పిన్నెల్లి బ్రదర్స్ కి బెయిల్ మంజూరు కావాలంటూ ఒప్పిచర్లలో పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వైసీపీ నేతలు






**క్రైం కౌంటర్ కారంపూడి** పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మరియు తమ సోదరుడు వెంకటరామిరెడ్డి కి బెయిల్ మంజూరు కావాలంటూ గురువారం ఒప్పిచర్ల గ్రామంలో పొట్టి శ్రీరాములు కాలనీ అంకాలమ్మ తల్లి దేవాలయంలో మరియు వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఒప్పిచర్ల వైసీపీ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించి పిన్నెల్లి సోదరులు త్వరగా బయటకు రావాలని మొక్కుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పిన్నెల్లి బ్రదర్స్ పై అన్యాయంగా, అక్రమంగా కేసులు బనాయించి జైలు కి పంపి నేటికి 50 రోజులు. అవుతుందని ఈ కూటమి ప్రభుత్వ కుట్రలను దగ్ధం చేసి త్వరగా బెయిలు మంజూరు అవ్వాలనీ కోరారు. మాచర్ల నియోజకవర్గంలోని వెల్దుర్తి మండలం, గుండ్లపాడులో ఇటీవల జరిగిన జంట హత్య కేసులో ఎలాంటి సంబంధం లేకపోయినా.. కక్ష సాధింపులతోనే.. కూటమి ప్రభుత్వం పకడ్బందీగా కేసులు పెట్టి జైలు పాలు చేశారంటూ ఆరోపించారు. తమ నాయకులు పైన ఎన్ని కేసు పెడితే అంత ఉత్సాహంగా కార్యకర్తలు పనిచేస్తారని గుర్తుపెట్టుకోవాలి అని అన్నారు. 2029లో ఆంధ్రప్రదేశ్ లో మరియు మాచర్ల లో వైసీపీ పార్టీ జెండా ఎగరవేయటం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పంగులూరి వెంకటనరసయ్య మాజీ ఎంపీటీసీ ఓగూరి రామయ్య, మాజీ సర్పంచ్ ఇరిగిదేండ్ల రమణ కొండలు, మాజీ సర్పంచ్ రామిదేని అంజయ్య, పాలకీర్తి శ్రీను, వంకాలపాటి పిచ్చయ్య, శంకర్, కాట.శ్రీను, అంగిరేకుల మల్లయ్య, పాలకీర్తి రాజేష్, జి.పేతురు, జి. ఎలీషా, కందుకూరి బాబు, కోట.దేవసహాయం, రాజు, అంజి, శ్రీను, ఏడుకొండలు, సోములు, వీరేశ్వరావు, అందినారాయణ, మరియు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ షరీఫ్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** తాడేపల్లి వైఎస్ఆర్సిపి పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు పెదకూరపాడు నియోజకవర్గ డాక్టర్ సెల్ అధ్యక్షులు అమరావతి గ్రామానికి చెందిన డాక్టర్ షేక్ షరీఫ్ ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన పలు విషయాలను జగన్ తో చర్చించారు జగన్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వం రాంగానే అన్ని సరిదిద్దుదామని చెప్పారు

## రైతులకు ఏపీ ప్రభుత్వం అలర్ట్.. వెంటనే ఈ పని చేయకపోతే ఇబ్బందులు..



**జనవరి 29 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీలోని రైతులకు కూటమి సర్కార్ కీలక సూచన చేసింది. తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేయించుకోవాలని సూచించింది. ప్రతిఒక్క రైతు తప్పనిసరిగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం తెలిపింది. ఫార్మర్ రిజిస్ట్రి చేసుకోవడం వల్ల అనేక లాభాలు ఉన్నాయి. ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, రాయితీలు పొందేందుకు రైతులకు ఉపయోగపడుతుంది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం నుంచే వచ్చే పథకాలు రైతులు సులువుగా పొందేందుకు ఇది సహాయపడుతుంది. ప్రస్తుతం ప్రభుత్వాలు పెట్టుబడి సాయంతో పాటు సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు, పరికరాలు, డ్రోన్లు, విత్తనాలు, ఎరువులు వంటివి అందిస్తోన్నాయి. ఇవన్నీ పొందేందుకు ఫార్మర్ రిజిస్ట్రీ అనేది ఉపయోపగుతుందని రాష్ట్ర ప్రభుత్వం తన ప్రకటనలో వెల్లడించింది.

ఫార్మర్ రిజిస్ట్రీతో ఉపయోగాలు–సులభంగా ప్రభుత్వ పథకాలు పొందే అవకాశం –కేంద్ర ప్రభుత్వ పథకాలకు అర్హత –పీఎం కిసాన్ పథకం పొందేందుకు తప్పనిసరి –పెట్టుబడి సాయం, సబ్సిడీలు, రాయితీలు పొందే అవకాశం –రైతుకు 11 అంకెల ప్రత్యేక యూనిక్ ఐడీ

ఎలా నమోదు చేయించుకోవాలి..?

రైతులకు ప్రత్యేకంగా 11 అంకెల యూనిక్ నెంబర్ ఐడీ ఫార్మర్ రిజిస్ట్రి ద్వారా అందిస్తారు. దీంతో ప్రభుత్వ పథకాలకు అర్హులను ఎంపిక చేయడానికి సులువుగా ఉంటుంది. సమీపంలోని రైతు సేవా కేంద్రాలకు వెళ్లి నమోదు చేయించుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం వీవీఏలను రైతులు సంప్రదించాలి. గత ఏడాదిగా ఈ నమోదు ప్రక్రియ చేపడుతున్నారు. రైతులు తమ ఆధార్ కార్డ్, పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్‌తో లింక్ అయి ఉన్న మొబైల్ నెంబర్‌ను తమ వెంట తీసుకెళ్లాల్సి ఉంటుంది. దీంతో రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బంది మీ వివరాలను ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేస్తారు. అనంతరం మీకు యూనిక్ ఐడీ కేటాయిస్తారు. ఈ నెంబర్ మీ మొబైల్‌కు మెస్సేజ్ రూపంలో వెంటనే వస్తుంది. రైతుల ప్రభుత్వ పథకాలు పొందేందుకు ఇది చాలా ఉపయోగపడుతుందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికీ చాలామంది ఈ ప్రక్రియ పూర్తి చేసుకోలేదు. చాలామంది రైతులకు దీని గురించి సరైన అవగాహన లేకపోవడం వల్ల చేయించుకోవడం లేదు. దీంతో ప్రభుత్వ పథకాలను పొందటంతో ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశముంది. దీంతో ఈ ప్రక్రియ పూర్తి చేయించుకోవాల్సిందిగా రైతులకు ప్రభుత్వం అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తోంది. అధికారులు గ్రామాల్లోకి వెళ్లి ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాల్సిందిగా సూచిస్తున్నారు.

# రోడ్డు భద్రతే లక్ష్యం, రోడ్ సేఫ్టీ మిషన్ కార్యక్రమం.!!





## డ్రైవర్లకు ఖాకీ దుస్తులు అందజేసిన సిఐ, ఎస్సై,

**పెద్దవడుగూరు, జనవరి 29 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** మండలంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే పోస్టర్లు, స్టిక్కర్లు సీఐ రామసుబ్బయ్య, ఎస్సై ఆంజనేయులు, గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం ప్రమాదాలకు ప్రధాన కారణాలని హెచ్చరించారు.ట్రాఫిక్ నిబంధనలు జరిమానాల కోసం కాకుండా ప్రాణ రక్షణ కోసమేనని అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత ఒక బాధ్యత కాదు, అది మనందరి కర్తవ్యం" అని పెద్దవడుగూరు, సిఐ రామసుబ్బయ్య, తెలియజేశారు. ఆటో డ్రైవర్లకు ఖాకి యూనిఫామ్ ను అందించారు. ఈ కార్యక్రమానికి ఆటో డ్రైవర్ల నుంచి అనూహ్య స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో సిఐ రామసుబ్బయ్య, ఎస్సై ఆంజనేయులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం నేడు చీఫ్ విప్ జీవీ ప్రజాదర్బార్

**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి:** వినుకొండ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై శుక్రవారం ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయశీ లో 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపాయి. ప్రజా దర్బార్ కు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 09.30 గంటల నుంచి మధ్యాహ్నం 01:00 గంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా సమస్యలు ఉన్నవారు నేరుగా చీఫ్ విప్ జీవీని కలసి సమస్యలు వివరించవచ్చని ఆయన కార్యాలయం ప్రతినిధులు సూచించారు. వినుకొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని 5మండలాల నుంచి ప్రజలు ప్రజాదర్బార్ కు తరలివచ్చి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి వద్ద విజ్ఞాపన పత్రాలు చీఫ్ విప్ జీవి స్వయంగా స్వీకరించి సాధ్యమైనంత మేరకు తక్షణమే పరిష్కారాలు చూపిస్తారని పేర్కొన్నారు. మిగిలిన వాటికి వినతుల ద్వారా వచ్చే సమస్యలు ఇక్కడి నుంచే విభాగాల వారీగా విభజించి సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.



# పేరూరుపాడు తిరుణాల మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి:** వినుకొండ నియోజకవర్గం, బొల్లపల్లి మండలం పేరూరుపాడు గ్రామంలో గురువారం జరిగిన నాగ మునీంద్ర స్వామి తిరుణాల మహోత్సవంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. నాగ మునీశ్రీద్ర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో గుడి ఆధునికీకరణ పనులను ఆయన ప్రారంభించారు. జీవీ మాట్లాడుతూ గ్రామాల్లో ఆధ్యాత్మిక చింతన పెరగాలని, పురాతన ఆలయాల పునరుద్ధరణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు పూర్తి సహకారం ఉంటుందని భక్తులకు మరియు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డూ ప్రసాదంలో కల్తీ ఆలయాన్ని శుద్ధి చేసిన :టిడిపి నేతలు



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి:** వినుకొండ పట్టణం శ్రీనివాస నగర్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో భారీ కల్తీ జరిగినట్లు వెలుగులోకి రావడం స్వామివారి ప్రసాదంలో స్వచ్ఛమైన నెయ్యికి బదులుగా, పామాయిల్ మరియు ఇతర రసాయనాలు కలిపిన ద్రవాన్ని వినియోగించారని సిట్ విచారణలో స్పష్టమవ్వడంతో భక్తులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు.స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన లడ్డూ ప్రసాదంలో కల్తీ జరగడాన్ని భక్తులు "మహా పాపం"గా అభివర్ణిస్తున్నారు. గత కొద్ది రోజులుగా జరుగుతున్న దర్యాప్తులో భాగంగా, ప్రసాదం తయారీలో వాడింది నెయ్యి కాదని, అది పామాయిల్ మరియు కెమికల్స్ మిశ్రమమని అధికారులు తేల్చారు. ఈ అపవిత్రతను తొలగించేందుకు టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకున్నారు. ఆలయ ప్రాంగణాన్ని శుద్ధి చేసి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పల్నాడులో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుంది: వైసీపీ నేతలు



**క్రైం కౌంటర్ కారంపూడి** పల్నాడులో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని వైసీపీ పట్టణ అధ్యక్షులు బొమ్మిన ఆల్లయ్య అన్నారు. గురువారం కారంపూడి పట్టణంలోని పల్నాటి వీర్లల అంకాలమ్మ తల్లి దేవాలయం లో పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, తమ సోదరుడు వెంకటరామిరెడ్డి కి బెయిల్ మంజూరు కావాలంటూ వైసిపి నేతలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలోని వెల్దుర్తి మండలం, గుండ్లపాడులో ఇటీవల జరిగిన జంట హత్య కేసులో ఎలాంటి సంబంధం లేకపోయినా.. కక్ష సాధింపులతోనే.. కూటమి ప్రభుత్వం పకడ్బందీగా కేసులు పెట్టి జైలు పాలు చేశారంటూ ఆరోపించారు. ఈరోజుకి అక్రమంగా కేసు బనాయించి 50 రోజులు జైలు లో ఉంచారన్నారు. కేవలం అక్రమంగా కేసు బనాయించి తమ నాయకులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. తమ నాయకులు పైన ఎన్ని కేసు పెడితే అంత ఉత్సాహంగా కార్యకర్తలు పనిచేస్తారని గుర్తుపెట్టుకోవాలి అన్నారు. 2029లో ఆంధ్రప్రదేశ్ లో వైసిపి పార్టీ జెండా ఎగరవేయటం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమం పల్నాడు జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు కొమ్ము చంద్రశేఖర్, సీనియర్ నాయకుడు అక్బర్, చిలుకూరు చంద్రశేఖర్ రెడ్డి, జడ్పిటిసి షేక్ షఫీ, బొగ్గవరపు నాగరాజు, సయ్యద్ జిలాని, మరి శేషయ్య, గుండెబోయిన శివ, షేక్ మస్తాన్, బొంకూరి శివ నాగేశ్వరరావు, కిల్లా కాశి, కిల్లా రత్నకుమారి, బత్తులు భైరాగి, సైదాబాబు, వాలంటరీ ప్రసాద్ వైసీపీ నేతలు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాలుగోన్నారు.

# మేల్కొంటారా..? ముప్పు తప్పిస్తారా..? సుంకేసుల జలాశయం

**ప్రస్తుత నీటి నిల్వ 1.064 టీఎంసీలు**

**ప్రతి రోజు 950 క్యూసెక్కులకు పైగా వినియోగం**

**నిర్లక్ష్యం చేస్తే వేసవిలో కర్నూలు నగరానికి తాగునీటి ముప్పు**

**జనవరి 29 (క్రైమ్ కౌంటర్ న్యూస్):**సుంకేసుల జలాశయంలో నీటి నిల్వలపై జలవనరులు, నగరపాలక సంస్థ అధికారులు మేల్కోవాల్సిన తరుణమిది. రాబోయే వేసవి నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని నీటి నిల్వలు సంరక్షించాలి. జలాశయం ఎగువన సాగు, తాగునీటి అవసరాల పేరిట రోజుకు 950 క్యూసెక్కులకు పైగా వాడేస్తున్నారు. మరో వైపు తుమ్మెళ్ల లిఫ్టు ద్వారా తెలంగాణ రాష్ట్రం తోడేస్తోంది. నీటి నిర్వహణపై దృష్టి సారించాలి. లేకుంటే వేసవిలో తీవ్రమైన తాగునీటి ఉపద్రవం ఎదుర్కోక తప్పదు. ప్రస్తుతం సుంకేసుల జలాశయంలో 1.064 టీఎంసీల మేర నీటి నిల్వ ఉంది. ఏప్రిల్, మే నెలల్లో తుంగభద్ర జలాశయం నుంచి కేసీ కాలువ నీటి వాటా జలాలు తీసుకున్నా.. 176 కిలో మీటర్లు నదిలో ప్రవహించి సుంకేసులకు 50–60 శాతం కూడా చేరే అవకాశాలు లేవు. వేసవి అవసరాలు దృష్ట్యా సుంకేసుల, గాజులదిన్నె జలాశయాల్లో నీటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎవసరం ఎంతైనా ఉంది.

కర్నూలు, జనవరి 29 : కర్నూలు నగర జనాభా 8 లక్షలకు పైమాటే. వేసవి వచ్చిందంటే శివారు కాలనీల ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. పాణ్యం నియోజకవర్గం పరిధిలోని కల్లూరు అర్బన్ వార్డుల పరిస్థితి దారుణంగా ఉంటుంది. శివారు కాలనీల్లో కార్పొరేషన్ వాటర్ ట్యాంక్ వచ్చిందంటే భగభగ మండే ఎండల్లోనూ బిందెడు నీటి కోసం జల సమరం



చేయాల్సి వస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనల మేరకు రోజుకు ప్రతి మనిషినికి 135 లీటర్లు సరఫరా చేయాలి. ప్రస్తుతం 126 లీటర్లు సరఫరా చేస్తున్నామని ఇంజనీర్లు తెలిపారు. నగర జనాభా తాగు, పారిశ్రామిక, వాణిజ్య అవసరాల కోసం రోజుకు 83 మిలియన్ లీటర్లు (ఎంఎల్‌డీ) సరఫరా చేయాల్సి ఉంటే.. 78.15 మిలియన్ లీటర్లు సరఫరా చేస్తున్నారు. నగరవాసుల దాహం తీర్చే ఎస్ఎస్ ట్యాంకు సామర్థ్యం 4,410 లిమియన్ లీటర్లే. నీటి ఆవిరిపోనూ 45–50 రోజులకు మాత్రమే సరిపోతున్నాయి. సుంకేసుల, తుంగభద్ర, గాజులదిన్నె జలశయాలపై ఆధార పడక తప్పడం లేదు. 2007, 2012, 2014లో సుంకేసుల బ్యారేజీ పూర్తిగా ఎండిపోతే తంగభద్ర నదిలో దేవమ్మమడుగుపై ఆధారపడాల్సి వచ్చింది. ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఉండాలంటే జలవనరుల శాఖ, నగరపాలక సంస్థ అధికారులు సమన్వయంతో నీటి నిర్వహణపై పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

తగ్గిపోతున్న సుంకేసుల నీటి నిల్వలు

నగరవాసుల జీవనాడి సుంకేసుల జలాశయంలో నీటి నిల్వలు తగ్గిపోతుండడం ఆందోళన కలిగిస్తోంది. గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యం 1.20 టీఎంసీలు. ప్రస్తుతం 1.064 టీఎంసీలు ఉన్నాయి. సుంకేసుల నుంచి దాదాపు 19 కిలోమీటర్లు ఫోర్‌ఫోర్ ఏరియా (నీటి నిల్వ ప్రాంతం) ఉంది. నది ఇరువైపుల ఇటు వైపున కర్నూలు జిల్లా, ఆవలి వైపున తెలంగాణ రాష్ట్రం గద్వాల జోగులాంబ జిల్లాల్లో 550కి పైగా రైతులు విద్యుత్ మోటార్ల ద్వారా పంటలకు నీటిని ఎత్తిపోస్తున్నారు. రేమట, మునగాల ఎత్తిపోతలు పథకాలు ద్వారా సాగునీరు తీసుకుంటున్నారు. తెలంగాణ వైపు తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం ద్వారా సుంకేసుల జలాలు తోడేస్తున్నారు. అంటే.. నీటి ఆవిరితో కలిపి రోజుకు సరాసరి 950 క్యూసెక్కులు వినియోగిస్తున్నారు. ఇలాగే కొనసాగితే 13–15 రోజులకే జలాశయం ఖాళీ అయ్యే ప్రమాదం లేకపోలేదు. అయితే.. సుంకేసుల బ్యారేజీ 0.75 టీఎంసీలకు పడిపోతే తెలంగాణ ప్రభుత్వం తుమ్మెళ్ల లిఫ్టు ద్వారా నీటిని తీసుకునే అవకాశం ఉండదు. జలవనరుల శాఖ, కార్పొరేషన్ ఇంజనీర్లు మేల్కోనకపోతే నీటి ఇబ్బందులు ముందే వచ్చే అవకాశాలు ఉన్నాయని సీమ సాగునీటి నిపుణులు హెచ్చరిస్తున్నారు.

తుంగభద్ర డ్యాంలో 11.4 టీఎంసీలు తుంగభద్ర డ్యాం గేట్లు ఏర్పాటు దృష్ట్యా రబీకి సాగునీరు ఇవ్వలేదు. ప్రస్తుతం డ్యాంలో 26.962 టీఎంసీల మేర నీటి నిల్వ ఉంది. అందులో ఏపీ వాటాగా కేసీ కాలువ నీటి వాటా 4.9 టీఎంసీలు, టీబీపీ ఎల్లెల్సీ వాటా 6.5 టీఎంసీలు కలిపి 11.4 టీఎంసీలు ఉన్నాయని ఇంజనీర్లు పేర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్రం ఆర్డీఎస్ వాటా కూడా 3.5 టీఎంసీలు ఉన్నాయి.తుంగభద్ర డ్యాం నుంచి సుంకేసుల బ్యారేజీ నీటి చేరాలంటే నదిలో 176 కిలో మీటర్లు ప్రవహించాలి.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.